కుక్కల స్వైర విహారం

- తొమ్మిది మందికి గాయాలు

కోనరావుపేట, ఫిబ్రవరి 23: నిజామాబాద్‌లో కుక్కలు స్వైరవిహారం చేయడంతో పలువురు గ్రామస్తులు గాయపడ్డారు. కుక్కలు దాడి చేయడంతో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన మంకు అరుణ్, బుచ్చిరాములు, మంజుల, సుజాత, నర్సయ్య, వేణు, కావ్య, సత్తయ్యతో పాటు పలువురికి గాయాలయ్యాయి.

వృద్ధురాలి ఆత్మహత్య

రుద్రంగి, ఫిబ్రవరి 23: దేగావత్‌తండాలోని కున్‌సోత్‌తండాకు చెందిన కున్‌సోత్ ముత్యాలి(90) గురువారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ కున్‌సోత్ ముత్యాలి ఇంట్లోనే ఉంటుంది. గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి కుటుంసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం
సిరిసిల్ల గాల సన్నిధిలో
యస్.ఓ.పి.నెం. 1 of 2024
1. బత్తిని యెల్లవ్వ
2. బత్తిని బాలయ్య ...పిటిషనర్స్
మరియు
1. సబ్-పోస్ట్ ఆఫీస్, గంభీరావుపేట (గా) మండలం, జిల్లా: రాజన్న సిరిసిల్ల. ఠ/బ్రి. పోస్ట్ మాస్టర్
2. పోస్ట్ మాస్టర్ కార్యాలయం (HO) జగిత్యాల జిల్లా
3. ఎవరికి సంబంధించిలే వారికి ...రెస్పాండెంట్స్
పైన తెలిపిన పిటిషనర్స్ 1. బత్తిని ఎల్లవ్వ, 2. బత్తిని బాలయ్య అనువారు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కోసం సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం సిరిసిల్ల నందు యస్.ఓ.పి.నెం. 1/2024 వేసియున్నారు. పిటిషనర్స్ హాజరు పోతిరెడ్డి @ బత్తిని బాల లక్ష్మి గారు బ్రతికి ఉన్నప్పుడు రెస్పాండెంట్ నెం. 1 పోస్టాఫీస్ కార్యాలయం, గంభీరావుపేట నందు పోస్టల్ ఇన్సూరెన్స్ పాలసీ ఆర్.పి.యల్.ఐ.నెం. 0000002260409 నందు పాలసీ రూ. 1,00,000/- డిపాజిట్ చేసినారు. ఇంటరెస్ట్‌తో రూ. 1,04,800/- కలవు. వీటిని పిటిషనర్స్ స్వీకరించుటకు కోర్టునందు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం కోసం కేసు వేసినారు. దీనిపై ఎవరికైన అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నచో తేది. 27-2-2024 ఉదయం 10.30 వరకు కోర్టుకు హాజరు కాగలరు. లేనిచో పైన తెలిపిన పిటిషనర్స్‌కు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము జారీ చేయబడునని ఇట్టి ప్రకటన ద్వారా తెలుపనైనది.
// న్యాయస్థానం ఉత్తర్వు క్రమము //
తేది: 24-02-2024 స్థలం: సిరిసిల్ల
ఇట్లు.. సం/- కుడిక్యాల రాజేశం, అడ్వకేటు-నోటరీ
సిరిసిల్ల. సెల్: 93933 73158

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కలింనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536
NAME CHANGE
★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz Fathima D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317475
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కోనరావుపేట: శివంగాళపల్లిలోని సమక్క, సారక్క గద్దెల వద్ద పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

ముస్తాబాద్: నిలువెత్తు బంగారం సమర్పిస్తున్న సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

వన దేవతలకు వందనం

- సమ్మక్క, సారలమ్మ జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులు
- ఎత్తు బంగారం, ఎదుర్కోళ్ల తో మొక్కులు
- అమ్మవార్లన దర్శించుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

బొప్పాపూర్‌లో బోనాలు తీస్తున్న మహిళలు

శాంతినగర్‌లో వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఇల్లంతకుంట: సమ్మక్క-సారక్క ఉత్సవాల్లో పాలొన్న ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి

సిరిసిల్ల రూరల్/కోనరావుపేట/ఇల్లంతకుంట/ముస్తాబాద్/ ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి, ఫిబ్రవరి 24: జిల్లాలోని పలు గ్రామాల్లో వనదేవతల జాతరకు భక్తజనం శుక్రవారం పోటెత్తెంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు. నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, బైండ్ల వారి నృత్యాల మధ్య మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకున్నారు. ఒడి బియ్యంతో మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం వనదేవతలు వన ప్రవేశం చేయడంతో జాత ర ముగియనున్నది. తంగళ్లపల్లి మండలంని ఒబులాపూర్, మండెపల్లిలో వనదేవతల జాతరలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కోనరావుపేట మండలంలోని శివంగాళపల్లిలో సమక్క సారక్క గద్దెల వద్ద వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, శివతేజరావు, కాసర్ల రాజు, మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, ఆలయ కమిటీ సభ్యులు మోతె గంగారెడ్డి, నేరేళ్ల జ్యోతి పాల్గొన్నా రు. ఇల్లంతకుంటలోని సమ్మక్క-సారక్కను ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి దర్శించుకుని మొక్కు లు చెల్లించుకున్నారు. ముస్తాబాద్‌లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి తమ నిలువెత్తు బంగారం మొక్కులు చెల్లించుకున్నా రు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లో బోనాల ఊరేగింపు నిర్వహించారు. బోనాలను బస్టాండ్ నుంచి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు తీసుకెళ్లారు. అనంతరం పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఇక్కడ ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి, పీఏసీఎస్ డైరెక్టర్ ల్యాగల సతీశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు. వనదేవతల జాతర వీర్నపల్లి మండలంలోని బాబాయిచెరువుతండా, శాంతినగర్‌లో ఘనంగా జరిగింది. ఎంపీటీసీ బానోత్ పద్మ, మాజీ సర్పంచ్ కమటం మల్లేశం, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవార్లకు ప్రత్యేజ పూజలు నిర్వహించారు.

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానలో తనిఖీలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

అనవసర ఆపరేషన్లు చేస్తే చర్యలు

- డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీరాములు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): అనవసరమైన ఆపరేషన్లు చేసి రోగులను ఇబ్బందులకు గురి చేస్తే వైద్యులు, దవాఖానలపై చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీరాములు హెచ్చరించారు. శుక్రవారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ దవాఖానల్లో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్ ద్వారా జరిగిన ప్రసవాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రసవాల కోసం ప్రైవేట్‌కు వస్తున్న గర్భిణులకు సాధారణ ప్రసవాలు చేయాలని, అత్యవసరమైతే తప్ప ఆపరేషన్ చేయకూడదని వైద్యులకు సూచించారు. అవసరంగా ఆపరేషన్లు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు, దవాఖాన అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఏరియా దవాఖానలో సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యమిస్తున్నామని, అత్యవసరమైతేనే ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభు త్వ దవాఖానలో కాన్పు కోసం వచ్చే వారికి ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 98665031 07కి కాల్ చేయాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ రజిత, సిబ్బంది ఉన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23: ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సత్తయ్యను ఎంపీపీ పిల్లి రేణుక, నాయకులు సన్మానించారు. శుక్రవారం ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ డైరెక్టర్ గుండారపు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడే శ్రీరుక్మిణీవేణుగోపాల స్వామి కల్యాణం

ముస్తాబాద్, ఫిబ్రవరి 23: బంధనకల్‌లోని వాసుదేవాశ్రమంలో వెలిసిన శ్రీరుక్మిణీవేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీరుక్మిణీవేణుగోపాల స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులు హాజరై కల్యాణ వేడకల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

48వ సారి రక్తదానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23: మండల కేంద్రానికి చెందిన వంగగిరిధర్‌రెడ్డి 48వ సారి రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. శుక్రవారం హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్‌బ్యాంకులో రక్తదానం చేశాడు. ఆపత్కాలంలో పేదలకు రక్తం అవసరం ఏర్పడినప్పుడు తమ వంతుగా సాయం చేయాలనే ఆలోచనతోనే రక్తదానం చేస్తున్నట్లు గిరిధర్‌రెడ్డి తెలిపాడు. దీంతో గ్రామంలోని పలువురు ఆయనను అభినందించారు.

తహసీల్దార్‌కు సన్మానం

ముస్తాబాద్ ఫిబ్రవరి 23: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సురేశ్‌ను శుక్రవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ యాది మల్లేశ్‌యాదవ్‌శ, సహకార సంఘం డైరెక్టర్ కట్ట బాపురావు, రజక సంఘం నాయకుడు బాలయ్య పాల్గొన్నారు.

పంచాయతీ అధికారులకు సహకరించాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 23: మండలంలోని గ్రామాల్లో పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులు పంచాయతీ సిబ్బందికి సకాలంలో చెల్లించి, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డీఎల్‌పీవో మల్లికార్జున్ కోరారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పన్ను వసూళ్లలో నిరక్ష్యం వహించరాదన్నారు. ఇక్కడ ఎంపీవో అరిఫ్, పంచాయతీ ఇన్‌చార్జి ఈవో శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

ముంపు గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తాం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కేజీ కల్చర్, కుట్టుమిషన్ శిక్షణ, మిల్లెట్ల తయారీపై అవగాహన
- పాల్గొన్న కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

అనుపురంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 23: ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ మండలం రుద్రవరం, అనుపురంలో కేజీ కల్చర్, కుట్టుమిషన్ శిక్షణ, మిల్లెట్ల తయారీపై మత్స్యశాఖ, నాబార్డు సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ అరుణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ముంపు గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయి, ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. రుద్రవరంలో కేజీ కల్చర్ నిర్వహణపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకార్మికులకు అవగాహన కల్పించడంతో పాటు కేజీ కల్చర్ వల్ల జరిగే లాభాలను వివరించామన్నారు. అలాగే అనుపురంలో మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌పై శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. అనంతరం కుట్టు మిషన్ శిక్షణ కోసం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి, డీఆర్డీవో శేషాద్రి, నాబార్డు ఏజీఎం మనోహర్‌రెడ్డి, అడిషనల్ డీఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీటీసీ శేఖర్, గాలిపెల్లి సువర్ణస్వామి, నాయకులు పాల్గొన్నారు.

'ఆర్య వైశ్య' నిర్మాణానికి భూమి పూజ

వేములవాడ, ఫిబ్రవరి 23: వేములవాడ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ హాజరై భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రేణికింది అశోక్, సంఘం నాయకులు బుస్సా దశరథం, కట్కూరి శ్రీనివాస్, చేపూరి రవి, దైత కుమార్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

కోనరావుపేట, ఫిబ్రవరి 23: బావుసాయిపేటలో భూనీలసమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. శనివారం వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. దీంతో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేయగా అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇక్కడ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు పాషా, నేతలు పాల్గొన్నారు.

స్వరాష్ట్ర సాధన కోసమే తెలంగాణ రచయితల వేదిక

- జాతీయ అధ్యక్షుడు జూకంటి జగన్నాథం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జూకంటి జగన్నాథం, ప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ): స్వరాష్ట్ర సాధన కోసమే తెలంగాణ రచయితల వేదిక ఆవిర్భవించిందని సంఘం జాతీయ అధ్యక్షుడు జూకంటి జగన్నాథం అన్నారు. ఉద్యమ కాలంలో సమాజానికి దిశానిర్దేశం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిందని తెలిపారు. 2002లో ఆవిర్భవించి నేటికి ఎనిమిదోయేట అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మహసభల కరపత్రాలను ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 25న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్ వేదికగా నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు వెంగలి నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పాకాల శంకర్‌గౌడ్, పురుషోత్తం, నారాయణ, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

'మీ-సేవ' దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచవద్దు

- తహసీల్దార్లతో కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, ఫిబ్రవరి 23: మీ-సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి తహసీల్దార్లను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటరు జాబితా, పెండింగ్ కోర్టు కేసులు, మీ-సేవ అప్లికేషన్స్, ప్రభుత్వ భూములపై జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓటు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటు హక్కు తొలగింపుపై సమాచారం ఉండాలని, జాబితాను మరోసారి చెక్ చూసుకోవాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ నమోదుపై ఆరా తీశారు. వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న భూముల వివరాలు పక్కాగా, సర్వే నంబర్లతో సహా ఉండాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్డీవో ఆనంద్‌కుమార్, డీఈవో రమేశ్‌కుమార్, టెక్స్‌టైల్ ఏడీ సాగర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ నర్సింహులు

ఓటు హక్కు నమోదుపై అవగాహన

కలెక్టరేట్, ఫిబ్రవరి 23: ఓటు హక్కు నమోదుపై స్వీప్ ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, వ్యవసాయ, నర్సింగ్, ఐటీఐ కళాశాలల నుంచి విద్యార్థులను క్యాంపస్ అంబాసిడర్‌గా ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓటర్ హెల్ప్‌లైన్ యాప్(వీహెచ్ఏ)లో అందుబాటులో ఉన్న సేవలు, ఓటు హక్కు నమోదుకు అర్హత వయస్సు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో హక్కు ఎలా నమోదు చేయాలి, ఫారం నంబర్ 6,7,8 వినియోగం, ఓటు హక్కు నమోదులో తరచూ చేసే తప్పులు ఎలా నివారించాలి తదితర అంశాలపై వివరించారు. అనంతరం అధికారులు మాట్లాడారు. గ్రామాలు, పట్టణాల్లో 18 ఏండ్లు వయసు నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, నోడల్ ఆఫీసర్ నర్సింహులు, డీఎంఎల్‌టీ మహేందర్‌రెడ్డి, బీఎల్‌వో పాల్గొన్నారు.

ఘనంగా మెట్టు రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

ముస్తాబాద్, ఫిబ్రవరి 23: మద్దికుంటలో వెలిసిన శ్రీమెట్టు రాజరాజేశ్వర స్వామి ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం మధుసూదనానంద సరస్వతీ స్వామి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం దూప దీప నైవేద్యానికి దూరమై శిథిలావస్థకు చేరింది. పోతుగల్‌కు చెందిన గోదా అంజిబాబు-భాగ్యలక్ష్మి దంపతులు శ్రీమెట్టు రాజజేశ్వరస్వామి, శ్రీదుర్గామాత, ఆంజనేయ స్వామి ఆలయాలను సొంత ఖర్చులతో పునరుద్ధరించారు. ఆలయానికి పూర్వవైభవం తీసుకొచ్చి యేడాది పూర్తయిన సందర్భంగా ప్రధాన కలశ స్థాపన, రుద్రాభిషేకం, రుద్రహవనం, శివకల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రాసన చేశారు.

రాజన్నను దర్శించుకున్న పీఎఫ్ కమిషనర్

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 23: వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని శుక్రవారం ప్రావిడెంట్ ఫండ్ సౌత్‌జోన్ సెంట్రల్ కమిషనర్ శ్రీ మతి వైశాలి దాయల్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడెమొక్కు తీర్చుకున్నారు. ఏఈవో ప్రతాప నవీన్ వారికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట పీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటరమణ, ఆలయ పర్యవేక్షకులు ఉన్నారు.

ఎమ్మెల్యే మృతి బాధాకరం

ఎమ్మెల్యే లాస్య నందిత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 23: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో శుక్రవారం నందిత చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మ్యాన రవి, కుంబాల మల్లారెడ్డి, సత్తార్, రాజారాం, గౌరినేని నారాయణరావు, మాట్ల మధు, పోచవేని ఎల్లయ్య, పాతూరి రాజిరెడ్డి, రాజేందర్, బూర తిరుపతి, మహేశ్, శ్రీనివాస్, వేముల గంగాధర్, మాదాసు సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పీఏసీఎస్ డైరెక్టర్ మృతి

శ్రీనివాస్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, ఇన్‌సెట్‌లో శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 23: పీఏసీఎస్ డైరెక్టర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని పొత్తూరులో అంత్యక్రియలు నిర్వహించగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు తోపాటు పీఏసీఎస్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఎల్లంపల్లి కాలువ ద్వారా నీరందించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

చందుర్తి, ఫిబ్రవరి 23: పొట్ట దశలో ఉన్న వరి పొలాలకు సక్రమంగా నీరందించాలని బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లంపల్లి కాలువ ద్వారా కేవలం రెండు రోజులు మాత్రమే నీరందించి అధికార పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు పొట్ట దశలో ఉన్న పొలాలను సందర్శించి క్రమం తప్పకుండా నీరందించాలని కోరారు. ఇక్కడ రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దప్పుల అశోక్, ఎంపీటీసీ రమేశ్‌రావు, మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు, దమ్మ ఆనంద్, రాపల్లి గంగాధర్ ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 23: తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జైల్‌సింగ్, ఉపాధ్యక్షులుగా కె.ప్రసాద్‌రావు, ఎన్.వి.రమణారావు, ఎన్.మధు, సంయుక్త కార్యదర్శిగా అనంతరెడ్డి, కోశా